సూర్య
నేటి దినపత్రిక
17వ
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,12 మార్చి 2024


# నరసాపురం టౌన్ పోలీస్ స్టేషన్‌పై ఏసీబీ దాడులు




### ఎస్ఐ, రైటర్, డ్రైవర్లను అదుపులోకి తీసుకున్న అధికారులు

**నర్సాపురం,మేజర్‌న్యూస్:** పట్టణ పోలీస్ స్టేషన్ పై సోమవారం మధ్యాహ్నం ఏలూరు ఏసీబీ అధికారులు దాడి చేశారు. రూ 25 వేలు లంచం తీసుకుంటూ ఉండగా పట్టణ ఎస్సై ప్రసాద్, రైటర్ నాగేశ్వరరావు, డ్రైవర్ ప్రసాద్ లను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏలూరు ఏసీబీ డీఎస్పీ శ్రీహరిరాజు మీడియాతో మాట్లాడుతూ 498 కేసులో ముద్దాయి నుండి రూ 25 వేలు లంచం డిమాండ్ చేసినట్లు, డబ్బు తీసుకుంటూ ఉండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో మొదటి ముద్దాయిగా ఎస్సై ప్రసాద్, రెండో ముద్దయి గా రైటర్ నాగేశ్వరరావు ఉన్నట్లు తెలిపారు. డ్రైవర్ ప్రసాద్ డబ్బు తీసుకున్నాడని శ్రీహరి రాజు తెలిపారు. వీరిని అదుపులోకితీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా తన భార్యను బాబుకు పాలు ఇమ్మని కోరగా నిరాకరించి తనపై దాడి చేశారని సాగర్ అనే వ్యక్తి ఆరోపించారు. ఇదే విషయమై కేసు పెట్టేందుకు పట్టణ పోలీస్ స్టేషన్కు రాగా తనపై 498 కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ చేశారన్నారు. పైగా తనను లంచం ఇవ్వాలని ఎస్సై, రైటర్లు ఒత్తిడి తెచ్చారనిఅన్నారు. గత్యంతరం లేక ఏలూరు వెళ్లి ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు తెలిపారు.

# అక్కచెల్లెమ్మలే ప్రచార సారధులు

### - వైయస్సార్ చేయూత సభలో డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో జగనన్న సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించిన ప్రతి అక్క, చెల్లెమ్మ రేపు జరగబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తరఫున, తన తరఫున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రచార సారధులని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. తాడేపల్లిగూడెంలో బలుసులమ్మ గుడి వద్ద సోమవారం సాయంత్రం జరిగిన వైయస్సార్ చేయూత లబ్ధిదారుల నియోజకవర్గం స్థాయి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత నాలుగు సంవత్సరాల పది నెలలుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధిని సాధించింది అన్నారు. మహిళ చేతికి ఇచ్చే ప్రతి రూపాయి సద్వినియోగమై ఆ కుటుంబానికి ఉపయోగపడుతుందని సీఎం జగన్ గట్టిగా నమ్మి సంక్షేమ పథకాల ఆర్థిక లబ్ధిని నేరుగా మహిళల ఖాతాల్లో జమ చేశారు అన్నారు. 2024 ఎన్నికల్లో మళ్ళీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తేనే ఈ పథకాలు అమలు అవుతాయని ప్రతి మహిళ పదిమందికి చాటి చెప్పాలని కోరారు. నేడు వరుసగా నాలుగేళ్లు సీఎం జగన్ వైయస్సార్ చేయూతని అమలు చేసి చూపించారన్నారు. ఈ మూడు పార్టీలు కలిసి 2004లో ఇచ్చిన హామీలు ఏమైపోయాయని ప్రజలు గట్టిగా నిలదీయవలసిన సమయం ఆసన్నమైందన్నారు. ఎంతో ప్రశాంతంగా ఉన్న తాడేపల్లిగూడెం




నియోజకవర్గాన్ని దుష్టశక్తుల నుంచి కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రౌడీలు, గుండాలు, సెటిల్మెంట్ గ్యాంగులు అడ్డదారిలో డబ్బు సంపాదించి రాజకీయాలు చేయాలనుకుంటున్నారని అలాంటి వారిని తిప్పి కొట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్ కార్యక్రమం నిర్వాహకులుగా వ్యవహరించారు. ఈ సభలో జిల్లా కైగాల శ్రీనివాస్,ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, పెంటపాడు ఎంపీపీ దాసరి హైమావతి, సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు, ఏరియా ఆసుపత్రి అభివృద్ధికమిటీ మెంబర్ కొలుకులూరి ధర్మరాజు, టిఎల్ఎఫ్ ప్రెసిడెంట్ బోలెమ్ రామలక్ష్మి, పెంటపాడు మండలం మహిళా ప్రెసిడెంట్ భావన ధాన్యలక్ష్మి, మాజీకౌన్సిలర్‌పచ్చమట్ల సావిత్రి తదితరులు ప్రసంగించారు.

# స్పందనలో 179 అర్జీలు స్వీకరణ

### సంతృప్తికరమైన రీతిలో అర్జీలు పరిష్కరించాలి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో అందిన ధరఖాస్తులను ప్రజలకు సంతృప్తికలిగే రీతిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి డిఆర్డిఏ పిడి డా.ఆర్. విజయరాజు, ఆర్డీవో ఎన్ఎస్ కె. ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ భానుశ్రీ లతో కలిసి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 179 అర్జీలు అందాయన్నారు. ప్రజల నుండి అందే విజ్ఞప్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాత పరిష్కార విధానంపై ప్రజలు సంతృప్తి చెందని కారణంగా ధరఖాస్తులు రీఓపెన్ అవతున్నాయన్నారు. స్పందన ధరఖాస్తులు రీ ఓపెన్ కాని రీతిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ధరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా అధికారులు, సిబ్బంది అర్జీదారులకు నాణ్యతగల పరిష్కార ఎండార్స్ మెంట్ అందజేయాలని కలెక్టర్ తెలిపారు.

ఈరోజువచ్చినఅర్జీలలోకొన్ని....ద్వారకాతిరుమల మండలం తక్కెళ్ల పాడుకు చెందిన రామాంజనేయులు తన పొలం రిజిస్ట్రేషన్ కొరకు చలానా కట్టిన తర్వాత రిజిస్ట్రేషన్ లోపం ఆన్ లైన్లో చూపుతుందని అధికారులు తెలియజేయగా ఆలోపాన్నిసరిచేసిరిజిస్ట్రేషన్ చేయించవల



సిందిగా అర్జీ అందజేసారు. ఏలూరు రూరల్ మల్కాపురంకు చెందిన స్వర్ణలత తమకు హక్కువున్న భూమిలో సరిహద్దుదారులు అక్రమంగా ప్రహరీగోడ సరిహద్దును దాటి నిర్మించియున్నారని దానిని సర్వేచేసి తనకు న్యాయం చేయుమని కోరుతూ అర్జీ అందజేశారు. లింగపాలెం మండలం ములగలపాడుకు చెందిన అర్జునరావు తమ కుటుంబ సభ్యులకు సర్టిఫికెట్స్ ఇప్పించవలసిందిగా కోరుతూ అర్జీ అందజేశారు. పెదవేగి మండలం కొప్పాక గ్రామానికి చెందిన సర్వేశ్వరరావు తన ఆధార్ కార్డులో తనకు లేని భూమిని చూపిస్తుందని కావున తనకు లేని భూమిని తొలగించవలసిందిగా అర్జీ అందజేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## స్పందన అర్జీలు నిర్ణీత సమయంలో పరిష్కరించాలి

### అధికారులకు జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ ఆదేశం



**భీమవరం,మేజర్‌న్యూస్** :సోమవారం జిల్లా కలెక్టరేటు లోనిస్పందనసమావేశపు మందిరంలోప్రజా సమస్యల పరిష్కార వేదిక "జగనన్నకు చెబుదాం-స్పందన"కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చినవినతులను జిల్లాకలెక్టరుసుమిత్‌కుమార్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందనలో స్వీకరించిన అర్జీల పరిష్కారంపై తీసుకున్న చర్యలు అర్జీదారులలో సంతృప్తిని కలిగించేలా ఉండాలన్నారు. నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పని సరిగా పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్పందనలో వచ్చిన ప్రతి పిర్యాదుకు చక్కని పరిష్కారం చూపాలని అదే పిర్యాదు మరల స్పందనలో రాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ సూచించారు. ఈ రోజు స్పందన కార్యక్రమంలో 253 పిర్యాదులు అందాయి. వాటిలో కొన్ని ఇలా ఉన్నాయి .డి.మ్యాగీ, జి.శ్రీనిధి ట్రాన్స్జెండర్లు. పెంటపాడు మండలం మౌజిపాడు గ్రామ నివాసులు. నాకు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. అధారులో పేరును సరిచేయ్యాలని డి.శ్రీనిధి కోరారు. గండికోట ఆంజనేయలు కాళ్ళ మండలంబొండాడలంక గ్రామ నివాసి. నా కుమారుడునాకు, నా భార్యకు అన్నం పెట్టకుండా రోజు కొట్టడం, ఇంట్లో నుంచి వెళ్లిపొమ్మంటున్నాడు. మాకు న్యాయం చెయ్యాలనికోరారు. పులిమిసరస్వతి పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామనివాసి. నా భర్త 2023 మే నెలలో పొలం వద్ద తాటి చెట్టు మీదపడి చనిపోయినారు. నాకు ఇద్దరు అబ్బాయిలు ఒక అమ్మాయి, మాకు ఎటువంటి ఆధారం లేదు, మాకు ప్రభుత్వ ఆర్థిక సహాయం అందించాలని కోరారు. నమీన రాంబాబు పాలకోడేరు మండలం శృంగవృక్షం గ్రామ నివాసి. మాదినిరుపేద కుటుంబం, నాకు వృద్ధాప్య పింఛను మంజూరు చెయ్యాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఇచార్చి రెవిన్యూ అధికారి బి.శివనారాయణ రెడ్డి,ట్రైనీ డిప్యూటీ కలెక్టరు, గృహానిర్మాణ శాఖ పిడికానాలసంగీత్ మాధుర్, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కె.సి.హెచ్.అప్పారావు, వివిధ శాఖలజిల్లాఅధికారులు, జిల్లా కలెక్టరు కార్యాలయఏవోపి.పాపారావు,వయోవృద్ధులు సంక్షేమ అప్పిలేటుట్రిబ్యునల్‌సభ్యులుమేళందుర్గాప్రసాదు, పాల్గొన్నారు

### 185 మంది వైద్య, ఆరోగ్యశాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులకు పర్మినెంట్ పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** వైద్య ఆరోగ్యశాఖలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ ఉద్యోగస్తులుగా గుర్తించిన 185 మందికి సోమవారం గోదావరి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి చేతుల మీదుగా పర్మినెంట్ ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమం తొలుత జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని శర్మిష్ట మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు జి.వో.ఎంఎస్ నెం. 30, 31 ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 269కాంట్రాక్ట్ ఉద్యోగస్తుల ప్రతిపాధనలు ప్రభుత్వానికి పంపగా 185మందిని పర్మినెంట్ ఉద్యోగస్తులుగా గుర్తించడం జరిగిందని చెప్పారు. వీటిలో జి.వో. ఎంఎస్ నెం. 30 ప్రకారం 161 హెల్త్ అసిస్టెంట్లు(పురుషులు) లను ప్రతిపాధించగా 114 మందిని పర్మినెంట్ ఉద్యోగస్తుగాను, ల్యాబ్ టెక్నిషియన్స్ 14మందికిఒకరు,ఫార్మాలాజిస్టు14మందిని ప్రతిపాధించగా 9 మందిని, కంటి పరీక్షలు చేసే ఇద్దరిని ప్రతిపాధించగా వారిని సెలక్ట్ చేయలేదు. జి.వో.ఎంఎస్ నెం. 31 ప్రకారం 78 ఎఎన్ఎం(స్త్రీలు)లను ప్రతిపాధించగా 61 మందిని రెగ్యులర్ గా చేసినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో డిఐఇ డా. నాగేశ్వరరావు, డిసిహెచ్ డా. పాల్ సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జనంలోకి జనసేనలో కానరాని కొత్తపల్లి,చాగంటి

**నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్:** నరసాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించింది. గత వారం రోజులుగా నర్సాపురం, మొగల్తూరు మండలాల్లో ఆ పార్టీ ఇన్చార్జి బొమ్మిడినాయకర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం పార్టీ నాయకులు అందరితో చర్చించిన అనంతరం జరుగుతుందా లేదా అనే విషయం ప్రజలకు అవసరం లేదు. అందరూ కలిసి వస్తున్నారా,లేదా అనే విషయాన్ని ఓటర్లు కచ్చితంగా గమనిస్తారు. ఇటీవల పార్టీలో చేరి పవన్ కళ్యాణ్ ఆశయాలు అమలు చేసేందుకు కృషి చేస్తానని చెప్పిన మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొనడంలేదు. పార్టీఆవిర్భావం నుండి క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ కూడా అటువైపు కన్నెత్తి చూడకపోవటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని జనంలోకి జనసేన ప్రచారం చేస్తున్నప్పటికీ తెలుగుదేశం పార్టీకార్యకర్తలు,నాయకులుఈ కార్యక్రమంలో పాల్గొనక పోవడం ఏమి జరగబోతుంది అనేచర్చ జరుగుతుంది. ఎన్నికల షెడ్యూల్ కు సమయం ఆసన్నమైంది. ఏప్రిల్ లో ఎన్నికలు జరుగుతాయి అని ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. గడచిన ఎన్నికలలో నరసాపురం నుండి పోటీ చేసిన జనసేన అభ్యర్థి బొమ్మిడి నాయకర్ సుమారు 6వేలు ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. ఓటమిని అనుభవంగా గుర్తించిపార్టీలో ఉన్న ప్రముఖులు, కలిసి పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలను ఈ కార్యక్రమంలో వినియోగించుకోవలసిన అవసరం ఉంది. నాయకర్ ఒక్కరే పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించటం విజయానికి





సంకేతం కాదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఓటమి నుండి తెలుసుకున్న అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మిగిలిన వారందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటే ప్రజలకు మంచి సంకేతం వెళుతుందని అంటున్నారు. అధికారపార్టీఎన్నికలకు సమాయత్తమౌతూ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉండగా, ప్రత్యర్థి పార్టీల్లో ఆ పరిస్థితి కనిపించడం లేదని పలువురు విశ్లేషకులు అంటున్నారు. తెలుగుదేశం పార్టీ మాట ఎలా ఉన్నా జనసేన పార్టీలో వున్న సుబ్బారాయుడు, నాయకర్, చాగంటి మురళి కృష్ణ వీరు ముగ్గురు ముందుండి ఈ కార్యక్రమం నిర్వహిస్తే ప్రజలకు ఒక నమ్మకం కలుగుతుందని పరిశీలకులు అంటున్నా రు. వ్యక్తి ముఖ్యం కాదు పార్టీ గెలుపే ప్రధానం అన్న విషయాన్ని గమనించి సమిష్టిగా ప్రచారం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని నియోజకవర్గంలోని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ కూడా నైతిక మద్దతు తెలుపుతూ సీటు ఎవరికి ఇచ్చినప్పటికీ జరుగుతున్న కార్యక్రమంలో పాలు పంచుకుంటే కార్యకర్తల్లో మరింత ఉత్సాహం వస్తుందని విశ్లేషకులు అంటున్నారు. రాబోయే కాలంలోనైనా వీరంతా కలిసి పని చేస్తారా ఇలానే ఉంటారన్నది వేచి చూడాలి.

# పెన్షన్ సొమ్ము వైసీపీ నాయకుల పంపిణీపై విచారణ

### ఎమ్మెల్యే నిమ్మల ఫిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్

**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం లో మార్చి నెల ఒకటి రెం డు తేదీల్లో పెన్షన్ సొమ్మును అక్రమార్గాన వైసిపి నాయకులు పంపిణీ చేశారంటూ ప్రధాన ఎన్నికల అధికారికి, జిల్లా కలెక్టర్ కు పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు లిఖితపూర్వకంగా చేసిన ఫిర్యాదు పై సోమవారం విచారణ నిర్వహించారు. పాలకొల్లు తాసిల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి బిఎస్ఎన్ రెడ్డి నిర్వహించిన ఈ విచారణలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలు హాజరయ్యారు. విచారణ అనంతరం ఎమ్మెల్యే రామానాయుడు విలేకరులతో మాట్లాడారు. ఇంటింటికి వెళ్లి వాలంటీర్ పంపిణీ చేయాల్సిన సొమ్మును పార్టీ ఆఫీసుల వద్ద, సత్రాల వద్ద కు పిలిచి వైసిపి నాయకులు మరీ పంపిణీ చేశారని, నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ గుడాల గోపి ఇచ్చారంటూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలంటూ ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. అందుకు బాధ్యతగా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఫిర్యాదు పై ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం పాలకొల్లు తహసిల్దార్ కార్యాలయం వద్ద విచారణ నిర్వహించారు. పాలకొల్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి బిఎస్ఎన్ రెడ్డి జరిపిన విచారణలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, పాలకొల్లు మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలు హాజరయ్యారు. విచారణ అనంతరం ఎమ్మెల్యే రామానాయుడు మీడియాతో మాట్లాడారు. జరగబోయే ఎన్నికలు



ప్రజాస్వామ్య పద్ధతిలో, నిష్పక్షపాతంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరానన్నారు. పాలకొల్లు నియోజకవర్గం లో ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయాల్సిన సొమ్మును వైసీపీ నాయకులు పార్టీ కార్యాలయం వద్ద, సత్రాల వద్ద పంపిణీ చేసిన సంబంధించి సాక్షాలతో సహా ఫోటోలు, వీడియోలు విచారణ అధికారికి అందజేశానని చెప్పారు. ప్రభుత్వ పెన్షన్ సొమ్మును లబ్ధిదారులకు వైసీపీ నాయకులు అందజేస్తూ వైసీపీ ఇంచార్జ్ గుడాల గోపి ఇస్తున్నట్లుగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయమని దుష్ప్రచారం చేయడం తీవ్ర నేరమన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ఇళ్లకు వెళ్లి ఇవ్వాల్సిన పెన్షన్లను పార్టీ ఆఫీసుల వద్ద, సత్రాల వద్ద ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ కోట్ల రూపాయల పెన్షన్ సొమ్ము పక్కదోవ పడితే బాధ్యులు ఎవరని ఎమ్మెల్యే రామానాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి బాబు పాలకొల్లు పట్టణ టిడిపి అధ్యక్షులు గండేటి వెంకటేశ్వరరావు బిరుదుకోట సోమశేఖర్ బందెల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరు

**ఏలూరు, మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లాకు చెందిన ఎన్నికల సామాగ్రి భద్రపరిచిన గోదాంను ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సాధారణ తనిఖీచేసే ప్రక్రియలో బాగంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సందర్శించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో నున్న ఈవిఎం యంత్రాలు, వివిప్యాట్ భద్రపరిచే గోదాం ను సందర్శించి గోదాముకు వేసిన సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్ లో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సంతకం చేశారు.

ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఎప్పటి కప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాం ను క్షుణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా



ఉండాలన్నారు. ఈవిఎం గోదాం వద్ద ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ వెంట డిఆర్ఓ డి.పుష్పమణి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులైన సత్యనారాయణ (ఆప్),సాదేబాబు ప్రసాద్, (కాంగ్రెస్) ఆదిశేషు(సి పి యం) ,అచ్యుత్,(టి డి పి)కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది, పాల్గొన్నారు.

## సీట్లు ఎవరికిచ్చినా అభ్యర్థులను గెలిపించాలి

### పొత్తు ధర్మం పాటించి మళ్లీ చంద్రబాబుని సిఎంని చేద్దాం
### టిడిపి రాష్ట్ర కార్యదర్శి జయ్యవరపు శ్రీరామమూర్తి



**టి.నరసాపురం,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లాలోనూ, రాష్ట్రంలోనూ ఎన్నికల పొత్తులో భాగంగా సీట్లు ఎవరికిచ్చినా ఆ నియోజకవర్గాల అభ్యర్థులను గెలిపించాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి జయ్యవరపు శ్రీరామమూర్తి కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల్లో టిడిపి జనసేన- బిజెపి పార్టీల మధ్య పొత్తు కుదిరిన విషయం నాయకులకు తెలిసిన విషయమే. అందువల్ల ఏలూరు జిల్లాలోని పోలవరం అసెంబ్లీ నియోజకవర్గం సహా రాష్ట్రంలో ఎక్కడ ఏ పార్టీకి చంద్రబాబు సీటు ఇచ్చినా వారి గెలుపునకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషిచేసిఆయనను ముఖ్యమంత్రి చేయడానికి పార్టీ నాయకులు అందరూ తోడ్పడాలని కోరారు. తెలుగుదేశం పార్టీ,జనసేన, బిజెపి పార్టీ నాయకులు ఐక్యంగా పనిచేసి, పొత్తు ధర్మాన్ని పాటించి, ఏ పార్టీ అభ్యర్థికి ఎక్కడ సీటు ఇచ్చినా గెలిపించుకొని, మరోసారి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేయడానికి ఈరోజు నుండేఅహర్నిశలుకృషి చేయాలని శ్రీరామ్మూర్తి పిలుపునిచ్చారు. ఎన్నికల పొత్తులను అందరూ ఆహ్వానించి ఏ పార్టీ అభ్యర్థికి సీటు ఇచ్చినా ఆ అభ్యర్థిని మంచి మెజార్టీతో గెలిపించాలని శ్రీరామ్మూర్తి కోరారు.

## ప.గో. జిల్లా జేసీ రామ్‌సుందర్‌రెడ్డి కాకినాడ జిల్లాకు బదిలీ



**భీమవరం, మేజర్‌న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్.రామ సుందర్ రెడ్డిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సోమవారం రాత్రి ఈ మేరకు ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆయనను కాకినాడకు బదిలీ చేశారు. రామ సుందర్ రెడ్డి స్థానంలో కాకినాడ జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రవీణ్ ఆదిత్య ను పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ప్రభుత్వం బదిలీ చేసింది.

## శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి జాతర ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ




**కైకలూరు, మేజర్‌న్యూస్:** కైకలూరు మండలం కొల్లేటి కోటలో కొలువై యున్న శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవ ప్రారంభ కార్యక్రమమునకు శాసన సభ్యులు దూలం నాగేశ్వర రావు కుటుంబ సమేతంగా మరియు శాసన మండలి సభ్యులు జయ మంగళ వెంకటరమణతో కలసి పాల్గొని అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఆలయ కార్యనిర్వాహఅధికారి గోపాలరావు, ఆలయ ధర్మకర్త మండలిసభ్యులు సాదరంగా స్వాగతంతో అమ్మవారిని దర్శించారు. అనంతరం మీడియాతోమాట్లాడుతూ అమ్మవారి దర్శనార్థం విచ్చేయు భక్తులుకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని వసతులు కల్పించారని, అలాగే ఈ అనివేటి మండపం నిర్మాణమును పూర్తిగా ప్రజా విరాళం మరియు నాస్నేహితుల సహకారంతో నిర్మించమని తెలిపారు. కోరిన కోరికలు తీర్చే చల్లని తల్లి శ్రీ పెద్దింట్లమ్మ తల్లిని దర్శనం చేసుకుని ప్రతి ఒక్కరు సంతోషంగా జీవించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకటకృష్ణమోహన్, జడ్పీటీసీ కురేళ్ళ బేబీ,రాష్ట్ర నాయకులు సయ్యపురాజు గుర్రాజు, రాష్ట్రబిసి నాయకులు ముంగర నరసింహ రావు, జయమంగళ కాసులు, బలే సముద్రుడు, ఘంటసాల జగన్నాధం,మేడిశెట్టి మహేష్, దేవస్థానం చైర్మన్ పులవర్తి లక్ష్మణ్, దేవస్థానం కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి జి శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
మంగళవారం
12 మార్చి 2024


## టిడిపి నేత రామకృష్ణారావు వితరణకు టైలర్స్ సంఘం నేతల కృతజ్ఞతలు



కొయ్యలగూడెం,మేజర్ న్యూస్: కొయ్యలగూడెం విలియం హెూం శ్రీ గణపతి రామా టైలర్స్ సేవా సంఘానికి కొయ్యలగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జేష్ట.రామకృష్ణారావు కుమారుని పుట్టినరోజు 50వేల రూపాయలు అందజేస్తానని ఫిబ్రవరి 28వ తేదీ టైలర్స్ డే రోజున రామకృష్ణారావు టైలర్ లకు తెలపడంతో టైలర్ సంఘ సభ్యులంతా కలిసి రామకృష్ణారావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ సంఘ అధ్యక్షుడు తాడిగడప ఆంజనేయరాజు, గౌరవ అధ్యక్షులు రమణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి చెప్పుల మధుబాబు, కోశాధికారి పరస సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు సంకు. కృష్ణ, గ్లోసి టైలర్, స్వాగత్ టైలర్,విజేత టైలర్,సిరి టైలర్, లక్ష్మీ టైలర్ స్వామి టైలర్లు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాల్లో ఆకట్టుకున్న చింతామణి నాటకం



**పెదవేగి,మేజర్‌న్యూస్** : మండల కేంద్రం పెదవేగిలో జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకం, నిత్యార్చన పూజలు నిర్వహించారు. సాయంత్రం పార్వతీదేవి అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. కాగా ఆదివారం రాత్రి ప్రదర్శించిన భక్త చింతామణి నాటకం ప్రేక్షకులను ఆద్యంతం ఆకట్టుకుంది. ప్రధానంగా సుబ్బిశెట్టి, చింతామణి, చిత్రాల మధ్య జరిగిన హాస్యభరిత సన్నివేశాలకు ప్రేక్షకులు కడుపుబ్బా నవ్వారు. శివరాత్రి మహెూత్సవాల సందర్భంగా ప్రతిరోజు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, కుంకుమ పూజలు చేస్తామని ఆలయ అర్చకుడు తిప్పాభట్ల ను బ్రహ్మణ్యశర్మ తెలిపారు. తిరునాళ్ళు ఐదోరోజు మంగళవారం ఆలయ సన్నిధిలో భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు.

# చేయూత ద్వారా మహిళలు బలోపేతం కావాలి





### ప్రభుత్వ విప్ ముదునూరి

**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్:**వైయస్సార్ చేయూత పథకం ద్వారా మహిళలు మరింత ఆర్థికంగా బలపడాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నియోజకవర్గ స్థాయిలో సోమవారం రుస్తుం బాధ సెవెంత్ డే కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించిన నాలుగో విడత వైయస్సార్ చేయూత కార్యక్రమ%శీ%నకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మహిళలు సంక్షేమం కోరి వారికి అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 45 సంవత్సరముల నుండి 60 సంవత్సరంలో మధ్య వయసు గల మహిళలు స్థితిగతులు మార్చేందుకు 26, లక్షల మందికి రూ :20, వేల కోట్లు ఎక్కువ లబ్ది పొందేది వైయస్సార్ చేయూత పథకం అన్నారు. ప్రతి మహిళ ప్రయోజనం పొంది కుటుంబాన్ని ఆర్థికంగా అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. మహిళల చేతుల్లో డబ్బు పెడితే అది పూర్తిగా వారి కుటుంబం కోసం కుటుంబ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం కోసం ఉపయోగిస్తారని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచన అన్నారు. చేయూత పథకం ద్వారా చిన్న చిన్న వ్యాపారాలు పెట్టుకుని మంచి లాభాలు గడించాలన్నారు. నియోజకవర్గంలో ఒక్క నాలుగో విడత చేయూత పథకం కింద 9714 మంది మహిళలకు రూ:18.24, కోట్లు మొత్తం నాలుగు విడతలు కలిపి31473 మంది మహిళలకు. రూ70.02 కోట్లు లబ్ధి పొందారు అన్నారు. ఏడవ తేదీన అనకాపల్లి జిల్లా పిసినికాడలో జరిగిన బహిరంగ సభ నుండి రాష్ట్రవ్యాప్తంగా నాలుగో విడత వైయస్సార్ చేయూత పథకమును 45 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మధ్య వయసుగల మహిళలకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదు పడేలా బటన్ నొక్కి ప్రారంభించడం జరిగిందన్నారు. ఒక్కో మహిళలకు రూ:18,750, చొప్పున నాలుగు విడతల్లో రూ: 75,వేలు లబ్ధి చేకూరింది అన్నారు. తమ ఐదేళ్ల పాలనలో అక్క చెల్లెమ్మల హార్థిక సాధికారతే లక్ష్యంగా ముందడుగు వేశామని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు ఈ ప్రభుత్వానికి పాలను మార్పు తీసుకొచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 35 లక్షల మంది కి మహిళలకు అన్ని హక్కులు కల్పిస్తూ రిజిస్ట్రేషన్ చేసి ఇళ్ల పట్టాలను అందిస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలో 70 వేల కుటుంబాలు వారు రూ:2.50 లక్షలు ప్రభుత్వ పథకాల రూపంలో లబ్ది పొందినారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నరసాపురం పార్లమెంట్ ఇన్చార్జ్ గూడూరు ఉమాబాల మాట్లాడుతూ మహిళలు స్థితిగతులను మార్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుంది అన్నారు. ఆరోగ్య శ్రీ పథకమును రూ: 5 లక్షల నుండి రూ:25 లక్షలకు పెంచి తండ్రిని మించిన తనయుడు అయ్యారని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమని నాగరాజు, ఎంబీసీ చైర్మన్ పెండ్ర వీరన్న, ఏఎంసి చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పిటిసి ఒక్క రాధాకృష్ణ, డిసిసిబి డైరెక్టర్ జాన్ కెనడి, మున్సిపల్ కమిషనర్ డా: కె వెంకటేశ్వరరావు, లేస్ పార్క్ అధ్యక్షురాలు పులపర్తి మహాలక్ష్మి,సమైక్య ప్రెసిడెంట్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు గ్రామ సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు,

## 16న జాతీయ లోక్ అదాలత్



**నర్సాపురం, మేజర్ న్యూస్:**రాష్ట్ర జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు నరసాపురం మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన స్థానిక కోర్టుల ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని పదవ అదనపు జిల్లా జడ్జి, సంస్థ చైర్మన్ పి విజయ దుర్గ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ జాతీయ లోక్ అదాలత్‌లో అన్ని పెండింగ్ సివిల్ కేసులు, రాజీ కాదగ్గ క్రిమినల్ కేసులు, మోటార్ యాక్సిడెంట్ కేసులు, చెక్కు బాకీ కేసులు, మనోవర్తి కేసులు, అదనపు వరకట్న వేధింపు కేసులు, చిట్ ఫండ్స్, ఫైనాన్స్ కంపెనీ కేసులు, బ్యాంకు, బి యస్ యన్ యల్ మొండి బాకీ కేసులు తదితర కేసులు రాజీ చేసుకోవచ్చన్నారు. ఎక్సైజ్ కేసుల్లో కాంపౌండ్ ఫీజు కట్టి రాజీ పడవచ్చన్నారు.ప్రతిరోజూ రాజీకి ఆస్కారం ఉన్న కేసుల్లో ప్రీ లోక్ అదాలత్ సిట్టింగ్ నిర్వహించి ఏలూరులోని పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ లో ఇరు పార్టీలతో నేరుగా మాట్లాడి కేసులను రాజీ చేస్తున్నారన్నారు. స్థానిక న్యాయమూర్తులు ప్రతిరోజూ ప్రీ లోక్ అదాలత్ సిట్టింగ్ నిర్వహించి కేసులను రాజీ చేస్తున్నారన్నారు. కాబట్టి కక్షిదారులు తమ కేసులను ఈ నెల 16న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని విలువైన కాలాన్ని, ధనాన్ని ఆదా చేసుకోవాల్సిందిగా న్యాయమూర్తి తెలియజేశారు.

## 4వ విడత చేయూత చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు



**అగిరిపల్లి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నూజివీడు శాసనస భ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు సోమవారం 4433 మంది సభ్యులకు 8 కోట్ల 31 లక్షల రూపాయల, 4వ విడత చేయూత చెక్కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వెంకట ప్రతాప్ మాట్లాడుతూమహిళల జీవితాలలో మరిన్ని కాంతులు తీసుకురావాలని, సుస్థిరమయిన ఆదాయం రావాలని, ప్రతి మహిళ లక్షాధికారి కావాలనే మంచి ఆలోచనతో, ఈ పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని తెలిపారు.సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ చేయూత కార్యక్రమంలోమహిళలు ఎంతో ఆనందంగా ఉత్సాహంగా మండలంలోని చేయూత లబ్దిదారులు అందరూ వేల సంఖ్యలో పాల్గొని తమ ఆనందాన్ని సభా ముఖంగా వెల్లుబుచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ళ అనుషా ఇస్సాకు , జడ్పీటీసీ వీరబాబు,ఎంపీడీఓపి. శామ్యూల్ , తహసిల్దార్ బి ముత్యంజ యరావు నూజివీడు ఏసీ వై.దుర్గా విజయకుమారి,, ఏపీఎం బొలగాని రామకృష్ణ, వైస్సార్సీపీ మండల అధ్యక్షులు పలగాని నరసింహారావు, జిల్లా కార్యదర్శి మచ్చ హరిబాబు, మండల జెసిఎస్ కన్వీనర్ నండూరి భాస్కర్ ప్రసాద్, మండలం లో పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సొసైటీ అధ్యక్షులు, ప్రజాప్రతి నిధులు, అధికారులు, లబ్ధిదారులు, వైసిపి నాయకులు కార్యకర్తలు,డ్వాక్రా మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రామన్నగూడెంలో జనసేన పల్లె పోరు


అధికారంలో లేకపోయినా రూ.9 కోట్లతో గ్రామాభివృద్ధి

జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం మండలం రామన్నగూడెం గ్రామంలో జనసేన పల్లెపోరు కార్యక్రమంలో పాల్గొన్న జనసేన ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ రామన్న గూడెం గ్రామంలో ఉమ్మడి తెలుగుదేశం జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ,గత పాలకుల యొక్క పరిపాలన తీరును ఎండగట్టారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి జడ్పీ చైర్మన్ ముల్లపూడి బాపిరాజు, ముళ్ళపూడి కృష్ణమోహన్ నాయకత్వంలో యువ నాయకులు మద్దిపాడు ధర్మేంద్ర ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి జరిగింది. రాబోయే రోజుల్లో తెలుగుదేశం జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా గెలిపిస్తే పాడైపోయిన మంచినీటి చెరువు అభివృద్ధి చేయటం దానితోపాటు చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ వేస్తామని హామీ ఇచ్చారు. ఈ గ్రామానికి సంబంధించి ఎంపీ నిధులతో తొమ్మిది కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశా, అధికారంలో లేనప్పటికీ మా సేవ చేయడం మాత్రం మానలేదు అది మా నిబద్ధత గతంలో నేను కూడా తెలుగుదేశం పార్టీలో పనిచేశాను కాబట్టి అభివృద్ధిని మర్చిపోకుండా ఈ తొమ్మిది కోట్ల రూపాయలతో గ్రామాభివృద్ధికి పాటు పడ్డాము. గ్రామంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరీకరిస్తాము. ఇప్పుడున్న పార్టీ కేవలం ప్రజలకు ఎంతో కొంత డబ్బు ఇచ్చి అభివృద్ధిని తుంగలో తొక్కి పబ్బం గడుపుకుంటుంది.. ప్రజల చేతుల్లో ఎంతో కొంత సొమ్ము జమచేసి దాన్ని సంక్షేమాన్ని అభివృద్ధి గా చూపించు కుంటుంది. రానున్న రోజుల్లో తెలుగుదేశం జనసేన పార్టీల అభ్యర్థిని గెలిపించి రాష్ట్ర భవిష్యత్తుని మన భావితరాలకు అందించే దిశగా ఓటు వేసి గెలిపించాలని బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## సంతులన ఆహారమే సంపూర్ణ ఆరోగ్యం




**పెనుగొండ, మేజర్ న్యూస్:** జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం మూడవ రోజు డాక్టర్ సి.హెచ్ సులక్షణామణి మెడికల్ ఆఫీసర్ ఆయుష్ విభాగము ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాట్లాడుతూ సంతులన ఆహారం తీసుకోవడం వల్లే సరైన ఆరోగ్యం చేకూరుతుందని ప్రస్తుతం అందరూ ఫాస్ట్ ఫుడ్స్ అంటూ ఇంటిలో వంటలకు దూరమై ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని ,మంచి ఆహారపు అలవాట్లు వల్ల మంచి ఆరోగ్యం చేకూరుతుందని మందులు ఔషధాల వంటివి కూడా అవసరం ఉండబోదని వ్యాఖ్యానించారు. జడ్పీ హైస్కూల్ వడలి లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో మాట్లాడుతూ అనేక రకాలైనటువంటి విషపూరితమైన ఆహార పదార్థాలు తినడం వల్ల క్యాన్సర్, గ్యాస్ట్రైటిస్ సంబంధిత వ్యాధులు,లివర్ సంబంధిత వ్యాధులు బారిన పడి ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. బ్లడ్ స్టోరీ సెంటర్ ఇన్చార్జ్ షణ్ముఖ్ మాట్లాడుతూ రక్తదానం అన్ని దానాల కన్నా గొప్పదని అన్నారు. ఎస్వీకేపీ డిగ్రీ కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ సి.హెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయసేవాపదకం ప్రత్యేక శిబిరంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులంతా మనోధర్యం కలిగి అణిచివేయబడ్డ అనేకమైన ప్రత్యేకమైన సామర్థ్య లక్షణాలను గుర్తించి ముందుకి నడిచినప్పుడే విజయాన్ని సాధించగలరని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు ఆర్.ఎన్ శ్రీనివాసు, టి దివాకర్ ఎన్వైకే వాలంటీర్ ఎం, అరుణ్ , కామన సతీష్ ,వాలంటీర్లు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్లస్థలాల జి.ఓ అమలు వేగవంతం చేయాలి

### దాడుల నివారణకు హైపర్ కమిటీని నియమించాలి





**ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, అడిషనల్ ఎస్పికి వినతి**

**ఏలూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) ఇచ్చిన రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారంఅన్ని జిల్లా కేంద్రాల్లో జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయింపు గురించి వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించారు. అందులో భాగంగా ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కు ఏపీడబ్ల్యూజేఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జబీర్, వై వి హరీష్, రాష్ట్ర నాయకులు కె.బాలశౌరి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో జర్నలిస్టులకు మూడు సెంట్ల ఇంటిస్థలం కేటాయింపు వెంటనే జరిగేందుకు వీలైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. జాబితాలోని జర్నలిస్టులకు ఆయా మండలాల్లో, జిల్లా కేంద్రంలో ఎంతభూమి అవసరమో అంచనాలు తయారుచేసి అందుబాటులో ఉన్న భూమి వివరాలను సేకరించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే భూమి అందుబాటు ఉన్న ప్రాంతాల్లో ధర నిర్ణయం జరిగి జర్నలిస్టులు ఎంతమొత్తం, ఎప్పటిలోగా చెల్లించాలో కమిటీలు నిర్ణయిస్తే అందుకు అనుగుణంగా జర్నలిస్టులు సంసిద్ధులవుతారని, ఆర్థికంగా బలహీనస్థితిలో ఉన్నవారం కనుక తగినంత సమయం ఇస్తే బాగుంటుందని తెలిపారు.అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, అందుకోసం హై పవర్ కమిటీని పునరుద్ధరించాలని ఏలూరు జిల్లా అడిషనల్ ఎస్పీ కి ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గం వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ దెందులూరు నియోజకవర్గం అధ్యక్షులు బ రుషి,సత్యనారాయణ ,శ్రీనివాస్ ,కళ్యాణ్ ,వాసు, పౌల్ రాజ్, సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కౌముది పుస్తకాన్ని అవిష్కరించిన సినీ గేయ రచయిత వడ్డేపల్లి కృష్ణ



**పెనుగొండ, మేజర్‌న్యూస్:**పెనుగొండకు చెందిన ప్రముఖ కవి, కథా రచయిత ఎమ్మార్వి సత్యనారాయణమూర్తి వ్యాస సంపుటి "కౌముది"ని ఆదివారం కాకినాడలో జరిగిన అఖిల భారత తెలుగు సాహితీ సదస్సులో ప్రముఖ సినీ గేయ రచయిత వడ్డేపల్లి కృష్ణ ఆవిష్కరించారు. సోమవారం మూర్తి పెనుగొండలో విలేకరులతో మాట్లాడుతూ కాకినాడ దంటు కళాక్షేత్రంలో వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారి నిర్వహించిన సదస్సులో జరిగిన కవి సమ్మేళనంలో కూడా తాను పాల్గొని కవితా పఠనం చేశానని అన్నారు. ఈ సదస్సు సందర్భంగా నిర్వహించిన స్పాట్ కథానిక పోటీలో తన కథ "జీవన మాధుర్యం"కి ద్వితీయ బహుమతిని , వంగూరి చిట్టెన్ రాజు చేతుల మీదుగా అందుకున్నానని మూర్తి తెలిపారు. అమెరికా, దుబాయ్ , కత్తర్ ల నుండి కూడా సాహితీవేత్తలు విచ్చేసి ఈ సదస్సులో పాల్గొన్నారని మూర్తి అన్నారు. ఈ జాతీయ సదస్సులో కవితా గానం చేయడమే కాక కథానిక పోటీలో బహుమతి సాధించినందుకు మూర్తిని డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు, డాక్టర్ కె.అన్నపూర్ణ, పలువురు పుర ప్రముఖులు అభినందించారు

# అభివృద్ధి సంక్షేమమే ధ్యేయం



### ప్రభుత్వ విప్ ముదునూరి

**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:**అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా పాలన జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.సోమవారం మండలం లోని గొంది గ్రామంలో రూ:15 లక్షలతో నిర్మించిన బీసీ కమ్యూనిటీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా పరిపాలన జరుగుతుందని అన్నారు . మౌలిక సదుపాయాలు కొరకు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు.గ్రామంలో ప్రజల కోరిక మేరకు రూ:15, లక్షలు నిధులు కేటాయించి కమ్యూనిటీ భవనం నిర్మించడం జరిగిందన్నారు. గ్రామస్తులు చిన్న చిన్న శుభకార్యములకు చేసుకొనుటకు స్వయం సహాయక సంఘాలు మీటింగులు జరుపు కొనుటకు భవనం ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. 412గడప ఉన్న ఈ గ్రామంలో జరిగిన ఐదు సంవత్సరాల కాలంలో రూ:8.50, కోట్లు సంక్షేమం కార్యక్రమాలకు, రూ:2.35, కోట్లు వివిధ అభివృద్ధి పనులకు ఖర్చు చేయడం జరిగిందన్నారు. నరసాపురం పాలకొల్లు ప్రధాన రహదారి నుండి చిట్టవరం గొంది ఆర్ అండ్ బి రోడ్డును నిర్మించడం జరిగిందన్నారు. వాలంటీర్ల వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అందిస్తున్న ఫలాలను,పెన్షన్ రేషన్ బియ్యం ఇంటి వద్దకే తీసుకువచ్చి ఇవ్వడం జరుగుతుందన్నారు. కుళాయిల ద్వారా రా వాటరు సప్లై చేస్తున్నారని గ్రామస్తులు తమ దృష్టికి తీసుకురాగా వెంటనే అధికారులను పిలిపించి స్వచ్ఛమైన మంచినీరు సప్లై చేయాలని ఆదేశించడం జరిగిందని ఆయన అన్నారు. వేసవిలో ఎటువంటి త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవటం జరిగిందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు దొంగ మురళీకృష్ణ, గ్రామ సర్పంచ్ మద్దాల శ్రీకృష్ణాంజనేయులు, కవూరు ధర్మారావు, కవూరు శ్రీనివాసులు, యర్రంశెట్టి శ్రీనివాసులు,అంగాడి ధర్మారావు, పెదపాటి శ్రీను, మోకా కృష్ణ, పెదపాటి రమేష్, యర్రంశెట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన గారపాటి ఉదయభాస్కర్



**పెంటపాడు, మేజర్‌న్యూస్:** పెంటపాడు మండలం కోరుమిల్లి గ్రామ ఉప సర్పంచ్ గా కొనసాగుతున్న గారపాటి ఉదయభాస్కర్ సోమవారం ఇన్చార్జి సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల సమయంలో జరిగిన ఒప్పందం ప్రకారం సర్పంచిగా కొనసాగిన సత్యవతి రాజీనామా చేయడంతో తదుపరి మిగిలిన సమయానికి సర్పంచిగా ఉదయభాస్కర్ కుటుంబ సభ్యులు సర్పంచ్గా చేయవలసి ఉంది. కానీ ఎన్నికల ప్రక్రియ లో ఉన్న నిబంధనల ప్రకారం ఉప సర్పంచ్ గా ఉన్న ఉదయభాస్కరరావుకు ఇన్చార్జి సర్పంచ్ గా అధికారులు బాధ్యతలు ఇవ్వడంతో ఈరోజు ఇంచార్జి సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి కిలపర్తి వెంకట్రావు పాతూరి రాంప్రసాద్ చౌదరి గంధం సతీష్, పసల కొండ ముప్పిడి రమేష్ , విగ్నేశ్వర రావు శనగన రాంబాబు బేతపూడి వెంకటేశ్వరరావు అమెరికా రాజు కొండపల్లి శ్రీను అల్లం కాటమల్లేశ్వరరావు కొండ్రెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ

### సిటిఆర్ఐ హెడ్ శాస్త్రవేత్త డాక్టర్ వై.వి. సుబ్బయ్య.



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** వాణిజ్య పంటలలో సమగ్ర సస్యరక్షణ వ్యవసాయ పనుల్లో వెట్టి సాకిరి నిర్మూలన అనే అంశాలపై గిరిజన రైతులకు అవగాహన కల్పించినట్లు ఐ కార్ సిటిఆర్ఐ హెడ్ శాస్త్రవేత్త డాక్టర్ వై సుబ్బయ్య తెలిపారు. సోమవారం ఐ కార్ – సి టి ఆర్ ఐ సంస్థ గిరిజన ఉప ప్రణాళికలో భాగంగా స్థానిక సిటీఆర్ఐ లో వ్యవసాయ పనిముట్లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా హెడ్ సుబ్బయ్య మాట్లాడుతూ ఐ కార్ – సి టి ఆర్ ఐ డైరెక్టర్ డాక్టర్ మాగంటి శేష మాధవ్ ఆదేశాల మేరకు గిరిజనులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి ఉప ప్రణాళికలో భాగంగా వ్యవసాయ పనిముట్లను ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి పావని మాట్లాడుతూ వాణిజ్య పంటలలో పంటకు ఉపయోగపడే కీటకాలను ఉపయోగపడని కీటకాల యొక్క వివరాలను తెలియజేశారు. మిత్ర కీటకాలను వృద్ధి చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు. పంటలపై మందుల పిసికారి పై అవగాహన కల్పించారు. అనంతరం అర్హులైన గిరిజనులకు 50 మందికి పురుగుమందు పిచికారి స్ప్రేర్లు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సి టి ఆర్ ఐ శాస్త్రవేత్త ఎం వెంకటేష్, ఫారం మేనేజర్ టి వెంకటేష్, రమేష్, సింహాచలం, సిబ్బంది గిరిజన రైతులు పాల్గొన్నారు.

## ఏలూరు కాంగ్రెస్ ఎంపీగా పోటీకి సిద్ధం : కావూరి లావణ్య



**కుకునూరు,మేజర్‌న్యూస్** : ఆంధ్రప్రదేశ్‌లో ఏలూరు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా (ఆశావాహి ) కావూరి లావణ్య పోటీ చేస్తున్నట్టు ప్రచారం జోరుగా సాగుతుంది అందులో భాగంగా సోమవారం నాడు తెలంగాణ రాష్ట్రంలోని రోడ్డు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుని కలిసి మీ పూర్తి సహాయ సహకారాలు మాకు అందించాలని కోరారు అలాగే ఏలూరు జిల్లాలో ఉన్న మండలాల్లోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సహకరించాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు మంచి భవిష్యత్తు ఉంటుందని, పోలవరం నిర్వాసితులకు కూడా పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని వారు అంటున్నారు